ధర్మసాగర్ : శాయిపేట గ్రామంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

శాయిపేటలో రజతోత్సవ సన్నాహక సమావేశం

ధర్మసాగర్, ఏప్రిల్ 10 : మండలంలోని శాయిపేటలో గురువారం బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి కర్ర సోమిరెడ్డి అధ్యక్షతన రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. పార్టీ ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఎల్కతుర్తిలో రజతోత్సవ మహా సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ రవీందర్ యాదవ్, వెంకటేశ్వర్లు, సురేశ్ పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో తరలి రావాలి..

పరకాల : జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ మహా సభకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పార్టీ సీనియర్ నాయకుడు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి కోరారు. పట్టణంలోని 15వ వార్డులో పలువురితో సభకు తరలి వెళ్లడంపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కేయూ పరిపాలనా భవనం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

కేయూలో కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన

అక్రమ అరెస్టులపై విధులు బహిష్కరించి యూనివర్సిటీ బంద్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టులను నిరసిస్తూ గురువారం స్టేట్ కో ఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ యూనివర్సిటీల బంద్ కార్యక్రమాన్ని కాకతీయ యూనివర్సిటీలో సంపూర్ణంగా నిర్వహించారు. కేయూలోని వివిధ విభాగాలు, ప్రిన్సిపాల్ ఆఫీస్, ఎగ్జామినేషన్ బ్రాంచ్, ఫైనాన్స్, ఆడిట్, యూజీసీ తదితర కీలకమైన విభాగాలన్నింటిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఉన్నత విద్యా మండలి నిరసన వద్ద కార్యక్రమానికి బయలుదేరుతున్న కేయూ అధ్యాపకులను ఇండ్లల్లోకి వెళ్లి మరీ అరెస్టు చేయడం దారుణమని, ప్రజాపాలనలో ఇదెక్కడి న్యాయమని కేయూ కో ఆర్డినేషన్ కమిటీ నేతలు కర్ణాకర్‌రావు, సాదు రాజేశ్, మాదాసి కనకయ్య, శ్రీధర్‌లోధ్ కుమార్, సతీశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 21 పూర్తిగా యూజీసీ నిబంధనలకు వ్యతిరేకమని, వెంటనే రద్దుచేసి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని ఆర్ట్స్ కాలేజీ, పీజీ కాలేజీ, లా కాలేజీ, మహిళా పీజీ కాలేజీల వద్ద కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ కలిసి బంద్ నిర్వహించారు. కేయూ పరిపాలనా భవనం ఎదుట పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం స్పందిస్తూ.. ఇది దురదృష్టకరమైన అంశమని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యను మానవతా దృక్పథంతో ప్రభుత్వం పరిష్కరిస్తుందని, వెంటనే వీసీతో మాట్లాడి మీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో కేయూ ఒప్పంద అధ్యాపకులు ఆశీర్వాదం, సంకినేని వెంకన్న, భిక్షపతి, రవీందర్, గడ్డం కృష్ణ పాల్గొన్నారు.

అరెస్టు చేయడం అన్యాయం..

శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసిన యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం జాతీయ ఉపాధ్యాడు, సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ అన్నారు. సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలి తప్ప, అరెస్టు చేసి అణిచివేయాలని చూడడం అప్రజాస్వామిక చర్య అన్నారు. సాంకేతిక ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షుడు మెట్టు రవి, సంయుక్త కార్యదర్శి రవికుమార్, బాబు, కోశాధికారి ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి
- కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఏప్రిల్ 10 : జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లోగా ప్రారంభించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ఏర్పాటు చేసిన వసతులు తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గన్నీ సంచుల కొరత, ధాన్యం తరలింపులో జాప్యం, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమురయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ పాల్గొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆరోగ్య ఉప కేంద్రం)లో మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్‌గా నియమించిన డాక్టర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇటీవల ఎంపికైన 11మంది మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్లకు కలెక్టరేట్‌లో నియామక పత్రాలు అందజేశారు. డీఎంహెచ్‌వో అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయకుమార్, ప్రోగ్రాం అధికారులు లలితాదేవి, హిమబిందు, రహమద్ అహ్మద్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజేశ్‌కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, డీపీవో రుక్మిద్దీన్, ఫాతిమా పాల్గొన్నారు.

ప్రపంచ సుందరీమణుల పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్‌లో జరుగనున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ కలెక్టర్ ప్రావీణ్యతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై మార్గనిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. చారిత్రక వరంగల్ పర్యటనకు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వస్తున్నారని, ఇది నగరానికి దక్కిన గౌరవమని చెప్పారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేలా మహిళలు వారికి బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతారన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ స్థాయిలో వరంగల్ పర్యాటక, వాణిజ్య అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్, కుడా పీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎండలతో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి

తీవ్ర ఎండలతో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వడదెబ్బకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందుల కొరత లేకుండా చూడాలన్నారు.

సైడ్ డ్రైనేజీ నిర్మించాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : హనుమకొండ డబ్బాల నుంచి యాదవ నగర్ వరకు సైడ్ డ్రైనేజ్ నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఐదో డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్డు, వినాయకనగర్ వీధిలో సర్వే నిర్వహించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ విఫలమైందని విమర్శించారు. వీధిలైట్లు ఆరు నెలల నుంచి వెలగడం లేదని, కుమార్‌పల్లి, యాదవనగర్ నుంచి వచ్చే మురుగునీరు పేరుకుపోయి దుర్వాసన వస్తున్నదని, దోమలు విపరీతంగా ఉన్నాయని, కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో డ్రెయిన్ వాటర్ ఇండ్లల్లోకి వస్తున్నదని, వెంటనే కాల్వను వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి, నార్త్ ఏరియా నాయకుడు మల్లేశం పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు చెప్యాల ప్రభాకర్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 10 : తెలంగాణ బహుజన పోరాట యోధుడు చెప్యాల ప్రభాకర్ అని మహనీయుల ఉత్సవ కమిటీ మండల చైర్మన్ కొలుగూరి రాజు అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ 56వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజు, షరీఫొద్దీన్, కొమురయ్య, చెప్యాల ప్రకాశ్ పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

పరకాల, ఏప్రిల్ 10 : మండలంలోని అలియాబాద్‌లో అంగడి బజార్‌లో చలివేంద్రాలు ప్రారంభించారు. అలియాబాద్ గ్రామంలో మాజీ పోలీస్ అధికారి శాత రాశి సుధాకర్‌రావు జ్ఞాపకార్థం బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శాతరాశి సన త్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎస్సై శివకృష్ణ ప్రారంభించారు. పట్టణంలోని అంగడి బజార్‌లో పూర్ణ జ్యువెలర్స్ నిర్వాహకుడు బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గంది వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ శాతరాశి రమాదేవి-సుధాకర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో ఈ నెల 13న తేదీన జరగనున్న భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్(ఎస్ఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ఎదుట గురువారం ఎస్ఎస్‌యూ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రత్నాకర్, సాత్విక్, మహేశ్ పాల్గొన్నారు.

కేయూ అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా రాజ్‌కుమార్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : కాకతీయ యూనివర్సిటీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా చరిత్ర, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతి చిలువేరు రాజ్‌కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ రాంచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్‌కుమార్ 2001లో పార్ట్‌టైం అధ్యాపకుడిగా విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు. 2012లో ఒప్పంద అధ్యాపకుడిగా ఉద్యోగోన్నతి పొందారు. 20కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు సమర్పించారు. రాజ్‌కుమార్‌కు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

చరిత్ర విభాగంలో శారదకు డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 10 : కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగంలో భూక్యా శారద డాక్టరేట్ సాధించింది. 'సోషియో-ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ లంబాడాస్ ఇన్ తెలంగాణ డ్యూరింగ్ ది అసిఫ్‌జాహీ రూల్ (1724 టూ 1948)' అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ సదానందం పర్యవేక్షణలో పరిశోధనలు చేసి పరిశోధనాత్మక సిద్ధాంత (గ్రంథాన్ని) పత్రాలు సమర్పించినందుకు కేయూ పరీక్షల నియంత్రణాధికారి కట్ట రాజేందర్ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

ఉరేసుకొని సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

సంజయ్ కుమార్ (ఫైల్)

కాజీపేట, ఏప్రిల్ 10 : ఇల్లు కట్టుకున్నందుకు అప్పులు ఎక్కువ కావడంతో మానసికంగా కుంగిపోయిన ఓ సింగరేణి ఉద్యోగి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కాజీపేట పట్టణం బాపూజీనగర్‌లో గురువారం జరిగింది. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రహ్మత్ నగర్‌లో ఉంటూ రైల్వే డీజిల్ లోకో షెడ్డులో స్వీపర్‌గా పని చేస్తున్న ఊరడి సుభద్రకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రెండో కుమారుడు సంజయ్ కుమార్ (26) కొత్తగూడెం సింగరేణి వర్క్‌షాపులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల సంజయ్ కుమార్ పట్టణంలోని భవానీనగర్‌లో రూ.76 లక్షలతో ఇల్లు కొనుగోలు చేశాడు. ఇంటి కోసం మరిన్ని అప్పులు చేశాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగిపోయాయని అందరితో చెప్పుకుంటూ ఎలా తీర్చాలని బాధపడేవాడు. మానసికంగా కుంగిపోయిన సంజయ్‌కుమార్ బాపూజీనగర్‌లోని అమ్మమ్మ వాళ్లింట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొన్నాడు. తల్లి సుభద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించామని చెప్పారు.

రైల్వే డీఎంఆర్‌కేఎస్ సభను జయప్రదం చేయాలి

కాజీపేట, ఏప్రిల్ 10 : మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ నెల 13న జరిగే దక్షిణ మధ్య రైల్వే కార్మిక్ సంఘ్ (డీఎంఆర్‌కేఎస్) జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోతీలాల్ కోరారు. కాజీపేట రైల్వే కమిటీ హాల్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. రైల్వే కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. రైల్వేల్లో ప్రైవేటీకరణ ఎత్తివేత, పాత పెన్షన్ విధానం అమలు, రైల్వేలో ఖాళీగా ఉన్న లక్ష లాది పోస్టుల భర్తీపై సమావేశం జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని డీఎంఆర్‌కేఎస్ అన్ని బ్రాంచీల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు యమునాకర్‌రెడ్డి, భిక్షపతి, ఈశ్వరయ్య, ఎంఏ మీనా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, ఏప్రిల్ 10 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నక్కలగుట్ట, కేయూసీ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు నక్కలగుట్ట మెయిన్‌రోడ్డు, బాలసముద్రం, ఏకశిల పార్కు రోడ్డు ఏరియా, ఎల్ఐసీ ఆఫీస్ ఏరియా, విద్యారణ్యపురి, విజయగణపతినగర్, మహాత్మానగర్ ఏరియాలు, భట్టుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8.30 నుంచి 10.30గంటల వరకు పోచమ్మగుడి, దర్గా, హౌసింగ్‌బోర్డు కాలనీ, బియాబానీ నగర్, గాంధీనగర్, బీజేపీ క్వార్టర్స్, పెద్దమ్మగడ్డ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు ప్రభుత్వ ఐటీఐ, ములుగు రోడ్డు ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

కలెక్టరేట్‌లో పని చేయని లిఫ్ట్

లిఫ్ట్ నాట్ వర్కింగ్ అని పేపర్ అంటించిన అధికారులు

హనుమకొండ, ఏప్రిల్ 10 : కలెక్టరేట్‌లో లిఫ్ట్ పని చేయడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు, వృద్ధులు, అధికారులు సైతం మెట్లు ఎక్కుతూ ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ చాంబర్ వైపు ఉన్న లిఫ్ట్ పని చేయం లేదని అధికారులు అంటున్నారు. లిఫ్ట్ నాట్ వర్కింగ్ అని పేపర్ అటించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. గతంలోనూ ఈ లిఫ్ట్ చాలా రోజుల పని చేయలేదని, ఇప్పటికైనా కలెక్టర్, అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

హసన్‌పర్తి, ఏప్రిల్ 10 : కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీలకు కొమ్ముకాస్తూ పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల సభ్యులు అశోక్, పద్మ, రాజేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

సీపీని కలిసిన అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు

సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

సుబేదారి, ఏప్రిల్ 10 : పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను జిల్లా అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో వరంగల్ జిల్లా అటవీ శాఖ అధికారి, హనుమకొండ జిల్లా అటవీ శాఖ ఇన్‌చార్జి అనూజ్ అగర్వాల్, వరంగల్ రేంజ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, హనుమకొండ జిల్లా ఎక్సైజ్ అధి కారి చంద్రశేఖర్ సీపీకి పుష్పగుచ్ఛం అందజేశారు.

వాహనాలు తీసుకెళ్లండి : సీపీ

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సంబంధిత వాహనదారులు తీసుకెళ్లాలని సీపీ ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలను భీమారం సీఆర్‌పీఫ్ క్యాంపు కార్యాలయంలో భద్రపర్చామని, తగిన ఆధారాలు చూపించి వాహన యజమానులు తీసుకెళ్లాలని, వివరాల కోసం 8712685143, 8712685158 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎల్కతుర్తి, ఏప్రిల్ 10 : మండలంలోని సూరారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రేడ్-ఏ రకానికి రూ.2,320, కామన్ ధర రూ.2,300గా ప్రభుత్వం మద్దతు ధరలు నిర్ణయించిందని అధికారులు చెప్పారు. సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ రాజ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, అంబాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే రేవూరి

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

దామెర/ఆత్మకూరు, ఏప్రిల్ 10 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం దామెర తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, మన్నెం ప్రకాశ్‌రెడ్డి, దురిశెట్టి భిక్షపతి, పోశాలు, రాసమల్ల కిరణ్, సుధాకర్, ఎంపీడీవో కల్పన, సీఐ రంజిత్‌రావు, ఎస్సై అశోక్ పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

వైద్య పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

మడికొండ, ఏప్రిల్ 10 : కడిపికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డీఎంహెచ్‌వో అప్పయ్య తనిఖీ చేశారు. 30 సంవత్సరాల పైబడిన వారికి హైపర్ టెన్షన్, డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుతున్న సేవలు, వేసవి కాలంలో వచ్చే వ్యాధులు, వడదెబ్బ నివారణ గురించి తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. అనంతరం పలువురు రోగులకు వైద్యం అందించారు. డాక్టర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ వెంకటస్వామి ఉన్నారు.

వాగులో పడి వృద్ధుడి మృతి

శాయంపేట, ఏప్రిల్ 10 : ప్రమాదవశాత్తు వాగులో పడి వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల రాజమొగిలి(85) కొద్ది రోజుల నుంచి మతిస్థిమితం కోల్పోయాడు. అయితే గురువారం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, గట్లకానిపర్తి గ్రామ శివారులో వీరికి ఉన్న వ్యవసాయ భూముల వద్ద వెతికారు. అయితే గట్లకానిపర్తి గ్రామ శివారులోని వాగులో రాజమొగిలి మృతదేహం కనిపించినట్లు చెప్పారు. మతిస్థిమితం లేకపోవడంతో తన వ్యసాయ భూమి వద్దకు వెళ్తూ ప్రమాదవశాత్తు వాగులో పడి వృద్ధుడు మృతి చెందినట్లు కుమారుడు గణపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Jangaon DTCP Open Plots Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.
NT-329249

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ప్రజలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే..

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రావు

కమలాపూర్, ఏప్రిల్ 10 : ప్రజలకు కష్టాల్లో అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కమలాపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో సీపీఐ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి వందేళ్ల పూర్తి కావస్తున్నదన్నారు. వందేళ్లలో ప్రజల కోసం అనేక భూ పోరాటలు చేసి భూ సంస్కరణల అమలులో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిన ఘనత సీపీఐదేనని అన్నారు. రాజకీయాల్లో వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు చేరి రాజకీయాలను కలుషితం చేశాయని విమర్శించారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పడం సిగ్గు చే